క్లుప్తంగా

సాదాసీదాగా మండల సమావేశం



సిరికొండ: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ మాలావత్ సంగీత రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. వివిధ శాఖల నివేదికలను ఆయా అధికారులు చదివి వినిపించారు. సమస్యలపై ఎలాంటి చర్చ చేయకుండానే సమావేశం ముగిసింది. వైస్ ఎంపీపీ తోట రాజన్న, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ రవింధర్‌రావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



నిజామాబాద్‌రూరల్: 18సంవత్సరాలు నిండిన యువతీయువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ అనురుద్ పేర్కొన్నారు. రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఓటు హక్కు నమోదుపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పోలింగ్ బూత్‌లలో బూత్ లెవల్ అధికారులుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేసే టీచర్లు, ఆశ వర్కర్లను నియమించినట్లు తెలిపారు. ఓటు హక్కు నమోదు ప్రక్రియకు చివరి తేది అక్టోబర్ 1వరకు ఉంటుందన్నారు. డిప్యూటీ తహసీల్దార్ రంజిత్, గిర్దవర్ హరీశ్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సంధ్య, సంధ్యారాణి సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



ఇందల్వాయి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లె, లోలం, తిర్మన్‌పల్లి గ్రామాల్లో బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్‌రెడ్డి గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ, కాంగ్రెస్ పథకాలను వివరించారు. ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. నాయకులు సుధాకర్, వెంకట్ రెడ్డి, ఆశిష్, కర్నం మోహన్, బాడ్సి గంగారెడ్డి, ముల్లంగి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి



ఇందల్వాయి: ఆరోగ్య ఉప కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో సుదర్శనం సూచించారు. ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వైద్య సేవలు మెరుగుపడేలా సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్‌వో సూచించారు. వైద్య సిబ్బంది సంతోష్, శంకర్ ఉన్నారు.

టీడీపీ పొత్తులు పెట్టుకోదు

ఖలీల్‌వాడి: తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోదని నిజామాబాద్ అర్బన్ ఇన్‌చార్జి వినోద్‌కుమార్ తెలిపారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో టీడీపీ ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. కేసీఆర్ భయంతోనే రెండు నియోజకవర్గాలలో పోటీ చేస్తున్నారన్నారు. మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫిరోజ్, నాయకులు శంకర్ ముదిరాజ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో బుధవారం మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ రిత్విక్, ఎంపీటీసీ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘చంద్రయాన్-3’ విజయోత్సవాలు



నగరంలోని రామకృష్ణ విద్యాలయంలో విద్యార్థుల సంబురాలు

సిరికొండ/నిజామాబాద్ సిటీ/మోపాల్/నిజామాబాద్‌నాగారం: భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో) ప్రయోగించిన ‘చంద్రయాన్-3’ ప్రయోగం విజయవంతం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలోని అన్ని మండలాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద, ప్రజా సంఘాల నాయకులు, యువకులు బుధవారం సాయంత్రం టపాసులు కాలుస్తూ, సంబురాలు చేసుకున్నారు. పలు విద్యాసంస్థల్లో ప్రయోగాన్ని టీవీలు, ఫోన్లలో ప్రత్యక్షంగా వీక్షించారు. అలాగే పలు పాఠశాలల్లో విద్యార్థులు ‘చంద్రయాన్’, ‘ఇస్రో’ అక్షరాల్లో కూర్చొని, అభినందనలు తెలిపారు. అంతకుముందు ఉదయం పలు ఆలయాల్లో ప్రయోగం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చంద్రాయన్-3 ప్రత్యక్ష ప్రసారాన్ని నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో మున్సిపల్ కమిషనర్ సహకారంతో ఏర్పాటు చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు అంజనేయులు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, శ్రీశైలం, సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.



మంచిప్ప గ్రామంలో..



సిరికొండ మండలం కొండూర్‌లో..



లొంక రామాలయంలో విద్యార్థుల పూజలు..





కంజర్ సాంఘిక సంక్షేమ కళాశాలలో ప్రయోగాన్ని ప్రొజెక్టర్ ద్వారా వీక్షిస్తున్న విద్యార్థులు.. న్యూ అంబేడ్కర్ భవనంలో..

ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌కి ఘన స్వాగతం



చంద్రాయన్‌పల్లిలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న గోవర్ధన్

ఇందల్వాయి: బీఆర్‌ఎస్ నుంచి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే టికెట్ పొందిన అనంతరం ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ బుధవారం నియోజకవర్గానికి వచ్చారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు చంద్రాయన్‌పల్లి వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. చంద్రాయన్‌పల్లిలో బాజిరెడ్డి పార్టీ జెండా ఎగురవేసి అమర వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు టోల్‌ప్లాజా వరకు ర్యాలీగా వచ్చి, గజమాలతో సన్మానించారు. నుడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి, జెడ్పీటీసీ జగన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్, ఎంపీపీలు రమేష్ నాయక్, సారిక హన్మంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దాసు, వైస్ ఎంపీపీ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

సిరికొండ: తాళ్లరామడుగు గ్రామ పంచాయతీ పరిధిలో గల ఒడ్డెర కాలనీని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు కాలనీవాసులు విన్నవించారు. సర్పంచ్ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యేను హైదరాబాద్‌లో కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మాజీ సొసైటీ చైర్మన్ గోపాల్, భూపాల్, రాజకిషన్, పేతురు, వినోద్, లింబాద్రి, చిన్నరెడ్డి, రవి పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ గెలుపు ఖాయం



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న తరంగ్ గొగోయ్

డిచ్‌పల్లి: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 70 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించి కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని అస్సాం రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే తరంగ్ గొగోయ్ ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎస్‌ఎల్‌జీ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన బీజేపీ మండల స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ప్రసంగించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సొంత మండలంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని విమర్శించారు. రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేష్‌కుమార్, ఎంపీపీ గద్దె భూమన్న, వైస్‌ఎంపీపీ శ్యాంరావు, పార్టీ నాయకులు వెంకటరమణ, రాజశేఖర్‌రెడ్డి, కిషన్‌నాయక్, చంద్రకాంత్, రవీందర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, సురేష్, విఠల్, చౌకి లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నగేష్

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ కార్పొరేషన్, బోధన్ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులు వెంటనే చెల్లించాలని మున్సిపల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నగేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ కార్పొరేషన్‌కు సంబంధించి రూ. 10కోట్లు, బోధన్‌కు సంబంధించి రూ. 9కోట్ల 50లక్షలు, సుమారు రూ. 20కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇటీవల ఎడపల్లికి చెందిన కాంట్రాక్టర్ బిల్లులు రాక అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. మరో కాంట్రాక్టర్ గుండెపోటుతో హైదరాబాదులో ఆస్పత్రిలో చేరాడన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులను మంజూరు చేయించాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు మహమ్మద్ ముసేబ్, జావిద్ అలీ, అనిల్, కోటేశ్వరరావు ఫారుక్ శ్రీనివాస్ , ఉదయ భాస్కర్ మారయ్య షబ్బీర్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

ఖలీల్‌వాడి: ఆశా వర్కర్లకు పనిని బట్టి వేతనం కాకుండా ఫిక్స్‌డ్ వేతనం అందించాలని, సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు ఖానాపూర్ చౌరస్తా నుంచి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు పనిని బట్టి పారితోషకం విధానం స్థానంలో నెలకు రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. .

కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్, రేణుక, సుకన్య, బాలమణి, రమ, రాజమణి, నీలోఫర్ లావణ్య, సుజాత రేవతి రేణుక, లలిత భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



నగరంలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు నగరంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ..

రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఫీజు రియింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుకుంటున్నారని, 2019 నుంచి రూ.5000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలన్నారు. నాయకులు పవన్ దేవిక, మనోజ్, నిఖిల్, సునీల్, వంశీ, అక్షయ్, శివసాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ప్రసాదాల వేలంపాట

నిజామాబాద్ సిటీ: నగరంలోని జెండా బాలాజీ మందిరంలో లడ్డు, పులిహోర ప్రసాదాలను విక్రయించేందుకు ఈనెల 25న వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వేణు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ. 1000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. వేలం పాట దక్కించుకున్న వారు 50శాతం డబ్బులను వెంటనే చెల్లించాలని, మిగతా డబ్బులు సెప్టెంబర్ 27లోపు దేవస్థాన కార్యాలయంలో చెల్లించి రశీదు పొందాలన్నారు. వేలం కాల పరిమితి సెప్టెంబర్ 15నుంచి 29 వరకు ఉంటుందని వెల్లడించారు.

కేసీఆర్‌ను కలిసిన ట్రెసా ప్రతినిధులు

సుభాష్ నగర్: మెదక్ జిల్లా నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రతినిధులు బుధవారం సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించినందుకు సీఎంకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో ట్రెసా ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిరంజన్, జిల్లా అధ్యక్షుడు రమణరెడ్డి తదితరులు ఉన్నారు.

బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలు విడుదల

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలు విడుదలైనట్లు ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి బుధవారం తెలిపారు. బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ, 2, 4, 6వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను టీయూ పరీక్షల నియంత్రణ అధికారి అరుణ ప్రకటించారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం



నిజామాబాద్ రూరల్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం అని మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి జోస్యం చెప్పారు. మండలంలోని పాల్దా, తిర్మన్‌పల్లి గ్రామాల్లో బుధవారం ఆయన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల్లో దాదాపు 50 మంది బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీతో ఒరిగేది ఏమిలేదని, కమీషన్ల కోసం కల్వకుంట్ల కుటుంబం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు

కళ్ల కలకపై అవగాహన

డిచ్‌పల్లి: కళ్ల కలక రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై విద్యార్థినులు అవగాహన ఉండాలని ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్‌రావు సూచించారు. మండలంలోని ధర్మారం(బి) గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల /కళాశాలలో బుధవారం కళ్లకలక నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులకు కళ్లకలక నివారణ మా త్రలు పంపిణీ చేశారు. వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయుష్ కరదీపకను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ సంగీత, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మాక్లూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి లిస్టులో పేరు ప్రకటించటంపై ఆనందం వ్యక్తం చేస్తూ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా బుధవారం మాక్లూర్‌లోని విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు గణేశ్‌గుప్తాకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ఖలీల్‌వాడి: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం అదనపు కలెక్టర్, ఐసీడీఎస్ పీడీలకు వినతి పత్రం అందజేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు రమేష్‌బాబు, అంగన్‌వాడి ఉద్యోగులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలో ఖాళీలను వెంటనే భర్తీచేయాలన్నారు. అనారోగ్యంతో ఉన్నవారికి, వయసు పైబడిన వారికి బీఎల్‌వో విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ, ఎలిజిబెత్ రాణి, గోదావరి, విజయ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఎంబీబీఎస్ ఓపెన్ కేటగిరి సీటు



డిచ్‌పల్లి : డిచ్‌పల్లి మండలం దేవుపల్లి గ్రామానికి చెందిన కాసు భానురావు, పద్మావతి దంపతుల కుమారుడు నితిన్‌కుమార్ నీట్‌లో 544/720 మార్కులు సాధించారు. బుధవారం రాష్ట్రస్థాయిలో ఓపెన్ కేటగిరి లో సంగారెడ్డి మెడికల్ కాలేజ్ ఎంబీబీఎస్ సీటు సాధించారు. నితిన్‌కుమార్ తండ్రి తెలంగాణ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. డిచ్‌పల్లి మోడల్ స్కూల్ విద్యార్థి అయిన నితిన్ ఎంబీబీఎస్ సాధించడం తో గ్రామస్తులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,750	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	56,008	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	40	60
బెండకాయ	25	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	15	30
దొండకాయ	25	40	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	40	60	బీట్‌రూట్	35	50
పాలకూర	25	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 జైలర్(తెలుగు)- 12.45,7.20, 10.35- కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)-4.00

స్క్రీన్-2 భోళాశంకర్(తెలుగు)-12.55 జైలర్(తెలుగు)-4.00 గదర్-2(హిందీ)- 7.15,10.40

స్క్రీన్-3 కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)-10.00,1.20 7.20,10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 కోక్(తెలుగు)-11.00,2.35,6.10, 9.45

స్క్రీన్-2 జైలర్(తెలుగు)- 11.35,6.35,10.00 గదర్-2(హిందీ)-3.00

స్క్రీన్-3 గాండీ(తెలుగు)-10.00 రఘువరన్ బీటెక్(తెలుగు)-1.20 జైలర్(తెలుగు)- 4.10 డీడీ రిటర్న్స్(తెలుగు)-7.35 గదర్-2(హిందీ)- 10.20

స్క్రీన్-4 బ్లూ బీటల్(తెలుగు)-10.10,1.20 భోళా శంకర్(తెలుగు) -4.10 మిస్టర్ ప్రెగ్నెంట్(తెలుగు)-7.30 ఓఎంజీ-2(హిందీ)-10.30

దేవి రఘువరన్-బిటెక్(తెలుగు)- 8.00,2.15 యోగి(తెలుగు)- 6.00, 9.15

నటరాజ్ గదర్-2(హిందీ)

లలితామహల్ కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)

విజయ్ జైలర్(తెలుగు)

సంక్షిప్తం

రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడికి సన్మానం

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ ఉర్దూ అధ్యాపకుడు, రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత అబ్దుల్ ఖవిని తెయూ ఉర్దూ విభాగం బుధవారం ఘనంగా సన్మానించారు. మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నసీం, మూసా ఖురేషీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

డిచ్‌పల్లి: ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఈనెల 29న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమం వాల్‌పోస్టర్లను బుధవారం మెంట్రాజ్‌పల్లిలో ఆవిష్కరించారు. జిల్లా సెక్రటరీ జేపీ గంగాధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీ కార్మికులు, బీడీ కార్మికులు భారీ సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరం

సిరికొండ: మండల కేంద్రంలో బుధవారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు ఈసీజీ, బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.

పాఠశాలకు విరాళం

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు 1991-92 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు బుధవారం రూ.61వేల విరాళాన్ని అందజేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

నిజామాబాద్‌అర్బన్: నగరంవలోని శంకర్‌భవన్ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజన కార్మికలకు సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. పాఠశాల చైర్‌పర్సన్ ప్రభావతి, ఇన్‌చార్జి హెడ్మాస్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లు..

నిజామాబాద్‌రూరల్: మండలంలోని ముబారక్‌నగర్‌లో పలువురు లబ్ధిదారులకు బుధవారం రెండో విడత కింద గొర్రెలను మండల పశువైద్యాధికారి ప్రమోద్ కుమార్ పంపిణీ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఇందల్వాయి: మండలంలోని గన్నారం గ్రామాలో బుధవారం ఓ బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి పరామర్శించి, రూ. పదివేల ఆర్థికసాయాన్ని అందజేశారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మధుశేఖర్

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ఇండియన్ ఇన్‌స్టిట్యూట్, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్ బుధవారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 31న బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా హైదరాబాద్ రావాల్సిందిగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు.

వీపీ చందన్‌రావుకు సాహితీ పురస్కారం

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్‌కు చెందిన కవి వీపీ చందన్‌రావుకు ఆచార్య రావికంటి వసునందన్ విశిష్ట సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయనకు రాష్ట్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి ఆచార్య పురస్కారాన్ని ప్రదానం చేశారు.